క్లుప్తంగా

వెండి కిరీటాలు బహూకరణ

మునగాల : మండల కేంద్రంలోని రామాలయంలో గల సీతారాములు, లక్ష్మణుడు, ఆంజనేయస్వామి వార్ల ఉత్సవ విగ్రహాలకు సుమారు రూ.25 వేల విలువ గల వెండి కిరీటాలను గ్రామానికి చెందిన వాసా శ్రీనివాస రావు –కళావతి దంపతులు శనివారం బహూకరించారు. శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించే కల్యాణ మహోత్సవంలో ఈ వెండి కిరీటాలను ఉత్సవ విగ్రహాలకు అమర్చనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

నేడు బాలనాగమ్మ నాటకం ప్రదర్శన

గరిడేపల్లి : ఉగాది పండుగను పురస్కరించుకొని గరిడేపల్లి మండలంలోని పొనుగోడులో ఆదివారం శ్రీవెంకటలక్ష్మి ప్రణతి నాట్య కళామండలి ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సీనియర్ రంగస్థల కళాకారులచే బాలనాగమ్మ పౌరాణిక పద్యనాటకం ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు బత్తిని అంజయ్యగౌడ్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. శనివారం వారు స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో ట్రూప్ ఆర్గనైజర్లు బత్తిని చంద్రయ్యగౌడ్, కొమ్రరాజు లక్ష్మాది పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ జిల్లా సహాయ కార్యదర్శిగా బాబు

నడిగూడెం : ఆర్యవైశ్య మహాసభ జిల్లా సహాయ కార్యదర్శిగా నడిగూడెంకు చెందిన చెన్నూరు బాబు నియమితులయ్యారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీకోదండ రామస్వామి ఆలయంలో జరిగిన మండల స్థాయి ఆర్యవైశ్య మహాసభ సమావేశంలో బాబుకు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు నియామకపత్రం అందజేశారు. సమావేశంలో మండల అధ్యక్షుడు నూనె నాగన్న, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంపటి మధు, చల్లా ప్రకాష్‌రావు, భవురిశెట్టి వెంకటరత్నం, అశోక్ కుమార్, శ్రీకాకుళం రాము, వెంకటరమణరావు, వెంకటప్రసాద్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయంలో మృత్యుంజయ హోమం



హోమంలో పాల్గొన్న నిర్వాహకులు, భక్తులు

అనంతగిరి : మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి సన్నిధిలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం మృత్యుంజయ హోమం నిర్వహించారు. మృత్యుదోష నివారణ, శాంతి, సౌభాగ్య సుస్థిరత కోసం ఈ హోమం నిర్వహించినట్లు గురుస్వామి తెలిపారు. హోమంలో అయ్యప్ప ట్రస్టు చైర్మన్ కొండపల్లి వాసు, సభ్యులు గాదం శ్రీను, గరిడేపల్లి ఉపేందర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో దాతలు పాలిక నరసింహారావు–సునీత దంపతులు, బండారుపల్లి వెంకటేశ్వర రావు –దంపతులు, భక్తులు, యాగ్నికులు జశ్వంత్‌శర్మ, నందాచార్యులు పాల్గొన్నారు.

ఉత్తమ సామాజిక కార్యకర్తగా గుండెపంగు రమేష్



నంది పురస్కారం అందుకుంటున్న గుండెపంగు రమేష్

కోదాడ : కోదాడ పట్టణానికి చెందిన గుండెపంగు రమేష్ ఉత్తమ సామాజిక కార్యకర్తగా అవార్డు అందుకున్నారు. శనివారం హైదబాద్‌లోని బిర్లా సైన్స్ మ్యూజియంలో జరిగిన కార్యక్రమంలో రమేష్‌కు మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నంది పురస్కారం అందజేశారు. కోదాడలో 20 సంవత్సరాలుగా రక్తదానం, నేత్రదానం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు తాను వ్యక్తిగతంగా 60 సార్లు రక్తదానం చేసినందుకు గుర్తింపుగా ఆయనకు ఈ అవార్డు ఇచ్చారు. కార్యక్రమంలో సినీ నటుడు, మాజీ మంత్రి బాబుమోహన్‌తో పాటు పలువురు నటులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

సహకార సంఘం అభివృద్ధికి సహకరించాలి



మాట్లాడుతున్న చైర్మన్ శ్రీనివాసరావు

కోదాడరూరల్ : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి రైతులు సహకరించాలని ఎర్రవరం పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం కోదాడ పీఏసీఎస్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘం పురోగతికి తోడ్పాటునందించాలన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పంట, బంగారు, డైరీ, ఎల్‌టీ రుణాలను తక్కువ వడ్డీకే అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సుభాష్‌రెడ్డి, ఇన్‌చార్జ్ సీఈఓ మౌళాలి, డైరెక్టర్లు, రైతులు ఉన్నారు.

సీఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు

● ఎస్పీ నరసింహ

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో ఆదివారం ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ కె.నరసింహ తెలిపారు. సీఎం పర్యటించే ప్రాంతాలు, మార్గాలు, సభా ప్రాంగణాన్ని, పార్కింగ్, హెలిప్యాడ్, ఇతర ప్రదేశాలను పోలీసు అధికారులతో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1500 మంది పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలీస్ యంత్రాంగం.. అన్ని శాఖల సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి సభకు వచ్చే వారి వాహనాల వల్ల ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. సీఎం సభకు వచ్చే వారు వారి వాహనాలను ఆయా మార్గాల్లో ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాల్లో పార్కింగ్ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వర రావు, డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, సీఐ చరమంద రాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, పోలీసు సిబ్బంది ఉన్నారు.

కోదాడ, మిర్యాలగూడెం వెళ్లే వాహనాల దారి మళ్లింపు..

హుజూర్‌నగర్‌లో ఆదివారం సీఎం సభ సందర్భంగా కోదాడ నుంచి హుజూర్‌నగర్ మీదుగా మిర్యాలగూడెంకు రాకపోకలు సాగించే భారీ వాహనాలను సూర్యాపేట మీదుగా దారి మళ్లించినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 1 గంట నుంచి రాత్రి 10 గంటల వరకు ఈ రహదారిలో ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు.



పార్కింగ్ ప్రదేశాలను పరిశీలిస్తున్న ఎస్పీ నరసింహ

పార్కింగ్ ప్రదేశాలకు చేరుకునేది ఇలా..

- పాలకీడు, నేరేడుచర్ల, గరిడేపల్లి వైపు నుంచి వచ్చే బస్సులు, ట్రక్కులు, భారీ వాహనాలు హుజూర్‌నగర్ పట్టణంలోని ఇందిరగాంధీ చౌరస్తా నుంచి కుడివైపుగా వెళ్లి సాయిబాబా థియేటర్ వద్ద నుంచి వెళ్లి గ్రీన్‌వుడ్ స్కూల్ వెనకాల నుంచి పార్కింగ్ ప్రదేశానికి చేరుకోవాలి.
- పాలకీడు, నేరేడుచర్ల, గరిడేపల్లి నుంచి వచ్చే కార్లు, ఆటోలు, ఇతర చిన్న వాహనాలు పట్టణంలోని శాంతిస్థూపం నుంచి ఎడమ వైపుగా వెళ్లి కేఎస్ఆర్ కాలనీ (కామిశెట్టి రామయ్య నగర్ కాలనీ) వద్ద ఏర్పాటు చేసిన ప్రదేశంలో పార్కింగ్ చేసుకోవాలి.
- మఠంపల్లి, చింతలపాలెం, మేళ్లచెరువు వైపు నుంచి వచ్చే కార్లు, జీపులు, ఆటోలు, ఇతర చిన్న వాహనాలు బైపాస్ మీదుగా వెళ్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ దగ్గర నుంచి జీఎస్‌డీ, పిట్టల రవి వెంచర్‌లలో పార్కింగ్ చేసుకోవాలి.
- మఠంపల్లి, చింతలపాలెం, మేళ్లచెరువు వైపు నుంచి వచ్చే బస్సులు, ట్రక్కులు, భారీ వాహనాలు వీపీఆర్ వెంచర్‌లో పార్కింగ్ చేసుకోవాలి.
- మోతె, నడిగూడెం, మునగాల, అనంతగిరి, కోదాడ మండలాల నుంచి వచ్చే బస్సులు, భారీ వాహనాలు హుజూర్‌నగర్ ముందున్న ఎన్నెస్పీ కాలువ ఎడమ వైపు బైపాస్ మీదుగా ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ నుంచి కుడివైపు వచ్చి వీపీఆర్ వెంచర్‌లో పార్కింగ్ చేసుకోవాలి.
- మోతె, నడిగూడెం, మునగాల, చిలుకూరు, కోదాడ మండలాల నుంచి వచ్చే కార్లు, జీపులు జీఎస్‌డీ, పిట్టల రవి వెంచర్ ఖాళీ ప్రదేశంలో పార్కింగ్ చేసుకోవాలని పోలీస్ అధికారులు తెలిపారు.

విధులు సమర్థంగా నిర్వర్తించాలి

హుజూర్‌నగర్ : పట్టణంలో ఆదివారం సీఎం బహిరంగ సభ సందర్భంగా అధికారులకు, సిబ్బందికి కేటాయించిన విధులు సమర్థంగా నిర్వర్తించాలని ఎస్పీ నర్సింహ ఆదేశించారు. శనివారం హుజూర్‌నగర్‌లోని గ్రీన్ వుడ్ స్కూల్‌లో పోలీస్ సిబ్బందికి నిర్వహించిన బ్రీఫింగ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సిబ్బంది ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వ్యవహరించాలని తెలిపారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. సభా ప్రాంగణం వద్ద విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది జాగరూకతతో పని చేయాలని తెలిపారు. సమావేశంలో అదనపు ఎస్పీలు, ఇంటలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ సిబ్బంది, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఉగాది కవితలు



మావి చిగురు తోరణాలతో
వేప పూల సువాసనలతో
షడ్రుచుల ఉగాది పచ్చడితో
కోయిలమ్మ కుహు రావాలతో
పంచాంగ శ్రవణానందాలతో
రాశి ఫలాల ఆదాయ వ్యయాలతో
రావమ్మా ఓ తెలుగు ఉగాది

- మిర్యాల మంగయ్య గౌడ్, అడ్వకేట్, కోదాడ



మామిడి తోరణాలతో కొత్తకళ తెచ్చే
తొలి తెలుగు పండుగ ఉగాది..
మది పులకరించే కోకిల రాగాలు,
షడ్రుచుల పండుగ తెలుగు సంవత్సరాది!
ఆనందోత్సాహాలు నింపాలి
విశ్వావసునామ ఏడాది!

- రాజా రమేష్
దొంతగాని, హుజూర్‌నగర్

సన్న బియ్యం పంపిణీ.. చరిత్రాత్మకం



మేళ్లచెరువు : కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

మేళ్లచెరువు: ఉగాది పండుగను పురస్కరించుకొని ఆదివారం హుజూర్‌నగర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్న సన్న బియ్యం పంపిణీ పథకం చరిత్రాత్మక ఘట్టంగా నిలవనుందని, ఇందుకు ఇక్కడి ప్రజలే సాక్ష్యమని రాష్ట్ర పౌరసరఫరాల, నీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మేళ్లచెరువు మండల కేంద్రంలోని వెంకటేశ్వర కల్యాణ మండపంలో మేళ్లచెరువు, మఠంపల్లి, చింతలపాలెం మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏడాదిన్నర కాలంలో విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో నియోజకవర్గం ముందుందన్నారు. సన్నబియ్యం పంపిణీ పథకం.. మహత్తర కార్యక్రమం అని తన రాజకీయ అనుభవంలో ఇంతవరకు చూడలేదని అన్నారు. గతంలో రేషన్ బియ్యంలో జరిగిన అక్రమాలకు ఇక నుంచి చెక్ పెట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, కొండా రెడ్డి, మంజీనాయక్, కొట్టె సైదేశ్వరరావు, గోవిందరెడ్డి, గోపిరెడ్డి, శంభిరెడ్డి, రామచంద్రరావు, యూత్ కాంగ్రెస్ నాయకుడు బాణోతు సుధాకర్ నాయక్, సాధం గంగయ్య, దాసు సైదులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు కుటుంబ సమేతంగా రావాలి

కోదాడ : హుజూర్‌నగర్‌లో ఆదివారం జరిగే ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోరారు. శనివారం కోదాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం సభకు ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త కుటుంబ సమేతంగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ జబ్బార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు, కోదాడ మార్కెట్ చైర్‌పర్సన్ ఏపూరి తిరుపతమ్మ, వైస్ చైర్మన్ బషీర్, నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, ఈదుల కృష్ణయ్య, బుర్రా పుల్లారెడ్డి, కందుల కోటేశ్వర రావు, గోపాల్‌రెడ్డి, యాతాకుల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



కోదాడ : సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్

అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం : కలెక్టర్



సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో ఆదివారం ఉగాది రోజున జరిగే సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ తెలిపారు. శనివారం పట్టణంలో సీఎం పర్యటన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ నరసింహతో కలిసి ఆయన పరిశీలించారు. సభా ప్రాంగణాన్ని, హెలిప్యాడును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సన్నబియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేపట్టామన్నారు. పేదలకు సన్నబియ్యం అందించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలన్నదే ప్రభుత్వ సంకల్పమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబు, ఆర్డీఓలు శ్రీనివాసులు, సూర్యనారాయణ, వేణు మాధవ రావు, తహసీల్దార్ నాగర్జునరెడ్డి, ఇతర అధికారులు సిబ్బంది ల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయాలి



హుజూర్‌నగర్ : సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మల్లికార్జునరావు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో ఆదివారం నిర్వహించబోయే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు కోరారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని టౌన్ హాల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉగాది పండుగ రోజు రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించే విధంగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉచిత సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : సన్నబియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవం సందర్భంగా ఆదివారం హుజూర్‌నగర్‌లో జరిగే సీఎం రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గుడిబండలో నిర్వహించిన పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు మూడు వేలకుపైగా సభకు తరలివచ్చే విధంగా చూడాలన్నారు. పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఇర్ల సీతరాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, నంబూరి సూర్యం, శ్రీనివాసరావు, అమరనాయిని వెంకటేశ్వరరావు, శేషు, అంబేద్కర్, శరభేశ్వరరావు, రఫి, శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

మఠంపల్లి : హుజూర్‌నగర్‌లో ఆదివారం నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్ కోరారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిలుకూరు : హుజూర్‌నగర్ పట్టణంలో ఆదివారం నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీత వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి హనుమంతరావు కోరారు. శనివారం మండలంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో వారు మాట్లాడారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి పుల్లారావు, మాజీ ఎంపీపీ వెంకటరెడ్డి, లింగయ్య, విజయ భాస్కర్, వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

'తేజ' విద్యార్థులకు బంగారు పతకాలు



బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల నిర్వాహకులు , తదితరులు

కోదాడ : సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ గత సంవత్సరం డిసెంబర్ నెలలో జాతీయ స్థాయిలో నిర్వహించిన గణితం, సైన్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో కోదాడలోని తేజ విద్యాలయానికి చెందిన 21 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రముఖ పిల్లల వైద్యులు శివప్రసాద్ రెడ్డి, రిటైర్డు ఉద్యోగుల సంఘం నాయకులు రావెళ్ల సీతరామయ్య, పాఠశాల డైరెక్టర్ సోమిరెడ్డితో కలిసి ప్రత్యేకంగా అభినందించారు.

కూలీలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి

హుజూర్‌నగర్ : వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని టీఎస్‌టీయూసీ రాష్ట్ర నాయకుడు శీతల రోషపతి కోరారు. శనివారం స్థానికంగా పత్తి, మిర్చి కోతకు వెళ్లే కూలీలతో మాట్లాడారు. కూలీలకు మినీ ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. అనంతరం రైస్‌మిల్లు కార్మికులకు సమావేశంలో మాట్లాడారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా రైస్ మిల్లు కూలీల రోజువారి కూలి రూ.700 లకు పెంచాలని అన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుడు మృతి

మఠంపల్లి : మండలంలోని వరదాపురం గ్రామ పంచాయతీలో మల్టీపర్పస్ కార్మికుడిగా పనిచేస్తున్న నందిపాటి బొందయ్య (50) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. పలువురు నాయకులు, కార్మికులు బొందయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సయ్యద్‌రసమియా, సైదానాయక్, రవి, బాలకృష్ణ, లక్ష్మణ్, సంతోషం, రహీం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సామగ్రి పంపిణీ

మునగాల : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని బరాఖత్‌గూడెంలో పేద ముస్లిం కుటుంబాలకు బీఆర్ఎస్ నాయకులు, సామాజిక కార్యకర్త షేక్ రంజాన్ శనివారం రంజాన్ సామగ్రి అందజేశారు. ముస్లిం నాయకులు జాను, వజీర జమాల్‌బేగం, హుస్సేన్, రంజాన్ పాల్గొన్నారు.

బియ్యం అందజేత

హుజూర్‌నగర్ : రంజాన్ పండగ సందర్భంగా పట్టణంలోని సీతారాంనగర్ మదీనా మసీదులో మదర్సాకు ఓపెన్ ఐస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం 25 కేజీల బియ్యం, సేమియా ప్యాకెట్లు అందజేశారు. సొసైటీ సభ్యులు చంద్రశేఖర్, వి.కృష్ణ, అబ్దుల్ మజీద్, కలాం, సంపత్, పగిడి నాగేంద్ర బాబు, సైదా తదితరులు పాల్గొన్నారు.

నేడు వైద్య శిబిరం

మునగాల : మండల కేంద్రంలోని వాసవీ భవన్‌లో ఆదివారం ఉదయం కోదాడకు చెందిన హోమియోపతి వైద్యురాలు డాక్టర్ ఏ.శ్రీదివ్య ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు శనివారం నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి



ర్యాలీలో పాల్గొన్న ముస్లింలు

హుజూర్‌నగర్ : కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని ఉస్మానియా మసీద్ ముఫ్తీ మొహమ్మద్ గౌసుద్దీన్ అన్నారు. ఈమేరకు శనివారం హుజూర్‌నగర్‌లో ముస్లింలు శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ సవరణ బిల్లును వెనక్కు తీసుకోవాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని కోరారు. ముస్లిం పెద్దలు, ముస్లిం యువకులు పాల్గొన్నారు.

చిత్రలేఖనంలో 11 మంది విద్యార్థులు ఉత్తీర్ణత



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, టీచర్

హుజూర్‌నగర్ : రాష్ట్ర ప్రభుత్వం టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్‌లో భాగంగా జనవరిలో నిర్వహించిన చిత్రలేఖనం పరీక్షల్లో హుజూర్‌నగర్ ఎస్సీ గురుకుల పాఠశాల, కళాశాలకు చెందిన 11 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ దున్న వెంకటేశ్వర్లు, ఆర్ట్స్ టీచర్ డాక్టర్ నాగజాను సూరేపల్లి శనివారం తెలిపారు. డ్రాయింగ్ హయ్యర్‌లో నలుగురు, డ్రాయింగ్ లోయర్‌లో ఏడుగురు విద్యార్థులు పాస్ అయినట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారు అభినందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌కు నివాళి



భగత్ సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మోతె : మండలంలోని రావిపహాడ్ గ్రామంలో శనివారం సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య, మండల నాయకులు కోట మధుసూదన్‌రెడ్డి, జైల్ ఉప్పలి, ముత్తయ్య, లింగయ్య, వెంకన్న, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పౌరహక్కులను కాపాడుకోవాలి



నడిగూడెం : కార్యక్రమంలో మాట్లాడుతున్న డిప్యూటీ తహసీల్దార్ ప్రియదర్శిని

నడిగూడెం : పౌరహక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని డిప్యూటీ తహసీల్దార్ ఇందిరా ప్రియదర్శిని అన్నారు. శనివారం నడిగూడెం మండలంలోని సిరిపురంలో గల ఎస్సీ కాలనీలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పౌరహక్కులకు భంగం కలిగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏపీఎం రామలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి రాంపల్లి సతీష్‌కుమార్, ఏఎస్ఓ ఉపేందర్, ఏఈఓ రేణుక, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, ఎస్సీ కాలనీవాసులు పాల్గొన్నారు.

పాఠశాలల బలోపేతానికి సాయం అందించాలి

● ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి



కోదాడ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కోదాడ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కార్పొరేట్ సంస్థలు సహాయం అందించాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి కోరారు. కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీనగర్‌లో గల ప్రభుత్వ పాఠశాలకు వీరమాచనేని వసుంధర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10 లక్షల విలువ గల కంప్యూటర్లు, విద్యార్థులకు పుస్తకాలు, ఇతర వస్తువులను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ వసుంధర ఫౌండేషన్ సేవలు అభినందనీయమన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని ఇతర సంస్థలు కూడా ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో వీరమాచినేని పూర్ణ, ఫౌండేషన్ సభ్యులు, పాఠశాల హెచ్ఎం ఇందిర, నాయకులు సైదానాయక్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటాం

కోదాడ : ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటామని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. శనివారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గానికి చెందిన 163 మంది లబ్ధిదారులకు ఆమె రూ.55.33 లక్షల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కోదాడ : లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

సంప్రదాయ దుస్తుల్లో ఆకట్టుకున్న విద్యార్థులు



కోదాడలోని బాలుర పాఠశాలలో ఉగాది వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నేరేడుచర్ల : మండలంలోని పులగంబండతండాలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' కార్యక్రమంలో భాగంగా శనివారం ముందస్తు ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హరియాణాతో పాటు వివిధ రాష్ట్రాల సంప్రదాయ దుస్తులు ధరించి ఆకట్టుకున్నారు. మండల విద్యాధికారి సత్యనారాయణరెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, ఉపాధ్యాయులు ఉషారాణి, వరప్రసాద్, జగనాతండా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, కట్ట శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కోదాడలో..

కోదాడ : పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలతో పాటు జయ పాఠశాలలో శనివారం ముందస్తు ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ఆకట్టుకున్నారు. పాఠశాలల్లో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు.

హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఎండీఆర్ హైస్కూల్‌లో శనివారం ముందస్తు ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పంచాంగ శ్రవణం నిర్వహించాఉ. అనంతరం ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మేరెడ్డి దామోదర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కోదాడలోని జయ పాఠశాలలో..



నేరేడుచర్ల : పులగంబండతండా ప్రాథమిక పాఠశాలలో..

హామీలు అమలు చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాయన మాట్లాడారు. గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మహిళలు మహాలక్ష్మి పథకానికి దూరమయ్యారని అన్నారు. నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇస్తామని ప్రజలను నమ్మించి నేటికి ఒక్కరికి కూడా ఇల్లు మంజూరు చేయలేదని ఆరోపించారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ రూ. 12 వేలు ఇవ్వాలని, ఇంటి స్థలం లేని పేదలకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.